విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : శుక్రవారం సా॥ 6-21

సహరీ : శనివారం ఉ॥ 04-49

నేటితో 1,200 రోజులు పూర్తి చేసుకున్న రాజధాని ఉద్యమం

విశాలాంధ్ర-విజయవాడ : అమరావతిని రాజధానిగా కొనసాగించాలని కోరుతూ రైతులు చేస్తున్న ఉద్యమం ప్రారంభించి మార్చి 31తో 1200 రోజులు పూర్తవుతుంది. ఈ సందర్భంగా అమరావతి ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని సురేష్ ఆధ్వర్యంలో అమరావతి రైతులు రాగలత, లక్ష్మి, రాధమ్మ, మాధవీ, యుగంధర్, తిరుపతిరావులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుని కలిసి గురువారం ఆయన కార్యాలయంలో కలిసి శుక్రవారం అమరావతిలో జరగబోవు ఉద్యమ సమావేశంలో పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు.

గంగాధపురంలో పోస్టల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ మండలం గంగాధపురం(బిల్లపాడులో) నూతనంగా పోస్టల్ కార్యాలయాన్ని గురువారం పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీరామమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్వేపల్లి సబ్ ఆఫీస్ కింద ఉన్న బిల్లపాడు బ్రాంచ్ ఆఫీస్‌ను ప్రారంభిచారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ డి.అరుణ కుమారి, సబ్ పోస్ట్ మాస్టర్ పి.శ్రీనివాసరావు పోస్టు అఫీస్ మేనేజర్ కె.రాజకుమార్, అధికారులు శ్రీనివాసరావు, వరప్రసాద్, కర్ణప్రసాద్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో జగన్‌కు దళితులంటే ఏమిటో చూపిస్తా : కనపర్తి

విశాలాంధ్ర-గుడివాడ : జగన్‌మోహన్‌రెడ్డికి దళితులు ఓట్లు వేసి గద్దెను ఎక్కిస్తే నేడు దళితులపై అరాచకాలు చేస్తునరని వచ్చే ఎన్నికల్లో దళితుల సత్తా ఎమిటో చూపిస్తామని మాలమహాసేన జిల్లా అధ్యక్షురాలు కనపర్తి లక్ష్మిసురేఖ అన్నారు. గురువారం స్థానిక శ్రీలేఖ పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పంతగాని సురేష్, మాలమహానాడు పట్టణ మహిళా అధ్యక్షురాలు భూపతి లక్ష్మీలతో కలసి సురేఖ మాట్లాడుతూ కాకినాడ జిల్లా తొండంగి మండలం శ్రుంగవృక్షం గ్రామంలో పాశవికంగానడిపల్లి రామును హత్య చేయడం దారుణమన్నారు. హత్యకు గురియైన నడిపల్లి రాము కుటుంబాని పరామర్శించేందుకు వెళుతున్న మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, మాలమహానాడు నాయకులు గోళ్ల అరుణ్‌కుమార్, బేతాళ శరత్‌కుమార్, తుమ్మల ఫ్రాన్సిస్, గోదా జాన్‌పాల్‌తో ఉన్న 15 మందిని పోలీసులు అరెస్టులు చేయడం దారుణమన్నారు. అరెస్టు చేసిన మాలమహానాడు నాయకులను వెంటనే విడుదల చేయాలని, హత్యకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు.

3న పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల 1వ తేదీన పంపిణీ చేసే వైయస్సార్ పెన్షన్ కానుక ఏప్రిల్ నెలలో మాత్రం 3వ తేదీన సాయంత్రం నుంచి పంపిణీ ప్రారంభిస్తారని మండల అభివృద్ధి అధికారి జి సుధ ప్రవీణ్ పేర్కొన్నారు. ఏప్రిల్ 1, 2 తేదీల్లో ప్రభుత్వ శెలవు దినాలు కావడంతో 3వ తేదీన బ్యాంకులు నుంచి డ్రా చేసి సాయంత్రం నుంచి పంపిణీ చేస్తారని అన్నారు. లబ్దిదారులకు సంబంధించిన వలంటీర్లతో సమాచారం అందించాలని తెలిపారు. ఈ మేరకు డిఆర్డిఏ పిడి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

'చలో శృంగవరానికి' పోలీసుల ఆంక్షలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 30 వ తేది చలో శృంగవరం కార్యక్రమానికి మాలమహానాడు అధ్యక్షుడు ఇచ్చిన పిలుపుకు పోలీసులు ఆంక్షలు నిర్వహిస్తున్నారు. మాలమహనాడు అధ్యక్షుడు దోవా గోవర్ధన కు బుధవారం రాత్రి 10 గంటల సమయం దాటిన తరువాత హౌస్ అరెస్టు చేస్తూ నోటీసులు జారీ చేశారు. కాకినాడ జిల్లా, తోడంగి మండలం శృంగవరం గ్రామంలో ఇటీవల జరిగిన నూకాలమ్మ జాతరలో బీరు సీసాలు, రాళ్ళు, కర్రలతో దళితులపై దాడి చేసి ఒక యువకుడిని చంపిన ఘటనలో రాష్ట్ర మాలమహానాడు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఇచ్చిన చలో శృంగవరం కార్యక్రమాన్ని భగ్నం చేయమని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో దళిత నేతలను రాత్రి సమయంలో పోలీసులు హౌస్ అరెస్టు చేసి, నోటీసులు ఇవ్వడం, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకం అని గోవర్ధన అన్నారు. ఈ ప్రభుత్వం చేతనైతే అమాయక దళితులపై హత్యాచారాలు, హత్యలు అరికట్టాలని లేకుంటే వారి ఆత్మరక్షణకు ఆయుదాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జీతాలు పెంచాలని పంచాయతీ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-గన్నవరం : మాకు జీతాలు పెంచాలని గన్నవరం పంచాయతీ కార్మికులు పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. పంచాయతీలో ఒక వర్గం కార్మికులకు పెంచి, మరి కొందరికీ పెంచకపోవటం దారుణం అన్నారు.

ఉత్కంఠ భరితంగా షెటిల్ టోర్నీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గాంధీక్షేత్రంలో ఈ నెల 29,30 తేదిలలో ఓపెన్ షెటిల్ టోర్నమెంట్ గ్రామీణ యువజన వికాస సమితి ఆద్వర్యంలో హైదరాబాదుకు చెందిన సాయి చరణ్ చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహిస్తున్న షెటిల్ టోర్నమెంట్స్ కు అనూహ్య స్పందన లభించింది. గురువారం సాయంత్రం ఈ టోర్నమెంట్స్‌ను ఉత్కంట భరితంగా హోరా హోరిగా సాగుతుంది. షెటిల్ టోర్నమెంట్స్‌కు పలు ప్రాంతాల నుండి 40 పురుష టీమ్స్ నమోదు చేసుకున్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి రాజా చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరగనుంది.

భక్తి రసమయం చేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, జిఆర్‌కె పోలవరపు సాంస్కృతిక సమితి, కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రా జింఖానా క్లబ్ సౌజన్యంతో గురువారం సాయంత్రం జింఖానా క్లబ్ ప్రాంగణంలో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన సినీ సంగీత విభావరి భక్తి రసమయం చేసింది. స్వాతి, శ్రీ దుర్గానాగమణి, కామేశ్వరి, విజయశ్రీ, సుధారాణి, ధనలక్ష్మి, మస్తాన్ వలి, డేవిడ్ రాజు, భాస్కరరావు, మోహన రాజ్, డేనియల్, శ్యాంప్రసాద్ లు శ్రీరాముని చరితమును, రామా శ్రీరామ, శంకరా నాదశరీరాపరా,వినుడు వినుడు రామాయణ గాథ వంటి ఇత్యాది భక్తి పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు. ప్రారంభంలో కుప్పా కృష్ణవేణి తదితరులచే జరిగిన అది కూచిపూడి నృత్య ప్రదర్శన నయనానందకరంగా సాగింది. అతిథులుగా గోళ్ళ నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్,డాక్టర్ చెట్లపల్లి మారుతి ప్రసన్న, చీదెళ్ళ నాగేశ్వరరావు, భుజంగరావు విచ్చేసి కళాకారులను అభినందిస్తూ కార్యక్రమానికి సౌజన్యం అందించిన ఆంధ్రా జింఖానా క్లబ్ కమిటీ వారిని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

తనిఖీ పేరిట అక్రమ వసూళ్లు!

- గ్యాస్ వినియోగదారులకు చెక్కింగ్ పేరిట కంపెనీలు యువకులతో హాల్ చల్!
- తనిఖి చేయకపోతే గ్యాస్ కనక్షన్ పోతుందని మాయమాటలు
- ప్రజల నుండి డబ్బులు వసూళ్లు
- పట్టించుకోని అధికారులు

గ్యాస్ వినియోగదారులపై చెక్కింగ్ పేరిట హాల్ చల్ చేస్తున్న యువకులు (ఫైల్)

విశాలాంధ్ర-గుడివాడ : 5ఏళ్ళ నుండి గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం షాక్‌ల మీద షాకులు ఇస్తు గతంలో గ్యాసు బండను బుక్క్ చేసుకుంటే రూ.430 ఉండేంది. నేడు సుమారు రూ.1150కి పెరిగింది. ఇలా ప్రజలపై పెనుభారం మోపుతున్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాసుపై ఉన్న సబ్సిడిని పూర్తిస్థాయిలో ఎత్తి వేసింది. ప్రజలు గతంలో కట్టేపుల్లలతో వంటలు చేశేవారు. వాటి నుండి ప్రజలను ప్రభుత్వాలే ప్రతి కార్డు దారుడికి గ్యాసు ఉండాలి, అందుకు సబ్సిడీల పేరిట గ్యాసుకు అలవాటు చేశారు. అంతే కాకండా గ్యాసు వినియోగంతో వంటలు చేసే పాత్రలకు ఎటువంటి మక్కిలు పట్టదని గ్యాసు వాడకానికి అలవాటు చేయడం, పూర్తిస్థాయిలో కట్టెపుల్లలపై వంటలు మానివేసేలా చేశారు. నేడు గ్యాసు లేని కుటుంబాలు మచ్చుకు నూటికి రెండు కుటుంబాలు ఉంటాయి. ఇలా ప్రజలను గ్యాసు అలవాటు చేసిన ప్రభుతాలు అన్ని విధాలుగా రెట్లు పెంచి సామాన్యుడిపై పెనుభారలు మోపుతునాయి. నేడు కొత్తగా బైపాసురోడ్డులోని ఓ గ్యాసు కంపెనీలకు చెందిన వారి మంటూ ప్రతి గృహంలోకి వెళ్ళి తనిఖీ పేరిట రూ. 250 వసూలు చేస్తున్నారు. మా దగ్గర డబ్బులు లేవు అని వినియోగదారులు చేపితే అలా కుదరదు, మీ గ్యాసు కనక్షన్ పోతుందని చెప్పి ప్రజల నుండి ముక్కుపిండి మీరి డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలే వినియోగదారుడు గ్యాసురేట్లు పేరిగి ఇబ్బందులు పడుతుంటే మళ్ళీ ఈ దొపిడీ ఏమటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్యాస్ డెలివరి పేరుతో ఒక్కోక వద్ద నుంచి రూ.30 నుండి రూ.50 వరకు వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా కొంత మంది యువకులు గుర్తుంపు కార్డు లేకుండా డబ్బులు వసూలు చేయడం చూస్తుంటే వీరు కంపెనీకి చెందిన సభ్యుల లేక దొంగతనాలు చేసేవారు అర్థకావడం లేదని వినియోగదారులు వాపోతున్నారు.

తనిఖీ తప్పని సరి కాదు

వీటిపై తహశీల్థార్‌ను, కంపెనీకి చెందిన సభ్యులను పశ్నించగా ఇలా గ్యాసు చెక్కు చేసుకోవడంతో వినియోగదారులకు మంచిదని, అయితే ఖచ్చితంగా తనిఖీ చేయించుకోవాల్సిన అవసరం లేదన్నారు. రూ.250 కాదని, రూ230 మాత్రమే, అందులో ప్రమాద భీమా వర్తింపు, మరమ్మతులు, రేగులేటర్ మర్పిడి, గ్యాసు పైపు ఎరుపు రంగులో ఉన్న పైపు వాడితే ప్రమాదం జరగదని, వీటిని చెప్పిన తరువాత వినియోగదారులు ఇష్టమైతేనే తనిఖీ చేయించుకోవాలని అన్నారు. ఇది తప్పని సరి మాత్రం కాదన్నారు. అయితే 5 కిలో మీటర్ల లోపు ఉన్న వినియోగదారులు గ్యాసు డెలివరి చేసేవారికి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఏది ఏమైనప్పటికి ఇప్పటకే గ్యాసు రేటు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కంపెనీ తనిఖీలు పేరిట డబ్బులు వసులు చేయడం ఏమిటని గ్యాసు వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.

బైకుని ఢీకొన్న లారీ

యువకుడి మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన ఘటన గురువారం మార్కెట్‌యార్డు సమీపంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పరిటాల గ్రామానికి చెందిన కటారపు అనిల్‌కుమార్ (25) కంచికచర్ల వైపు నుండి ఏపీ 16 డిసి 5090 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై పరిటాల వెళుతుండగా మార్కెట్‌యార్డ్ సమీపంలో ఏపీ 24 యు 6226 నెంబర్ గల లారీ విజయవాడ వైపు నుండి కంచికచర్ల వస్తూ అనిల్ ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని అతివేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అనిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనిల్ నడుపుతున్న ద్విచక్ర వాహనం తీవ్రంగా దెబ్బతిన్నది. సంఘటన స్థలానికి చేరు కున్న సిఐ నాగేంద్ర కుమార్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఆయన సిబ్బంది ప్రమాదం కారణంగా ఏర్పడిన ట్రాఫిక్ జామ్ ను క్రమబద్ధీకరించారు. కుమారుడి మరణ వార్త తెలుసు కొన్న అతని తల్లి మృతదేహం వద్దకు చేరుకొని బోరున విలపించింది. అనిల్ తల్లి విలపిస్తున్న తీరు చూప రులను కంటతడి పెట్టించింది.అనీల్ మృతదేహాన్ని ప్రైవేట్ అంబులెన్స్ లో నందిగామ మార్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పోలీసుల వద్ద లొంగిపోయాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

టిఫిన్ బండి వితరణ

విశాలాంధ్ర-విజయవాడ : ఏనికేపాడులో పేదరికంతో ఇబ్బందులు పడుతున్న మురుగన్‌కు సీవీఆర్ లయన్స్ క్లబ్ వారు నాలుగుచక్రాల టిఫిన్ బండిని గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ మిరియాల వెంకటేశ్వర రావు, అధ్యక్షులు ఏ.శరాబందిరావు సభ్యులు కొల్లూరి, ఎమ్.ఎస్.ఇమామ్ బాషా, మాజీ ఏసీపీ కే.సూర్య చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం శ్రీ రామ నవమి సందర్భంగా సింగ్ నగర్ లో మాతృ దేవో భవ వృద్దుల ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్ మాట్లాడుతూ పండుగ సందర్భముగా దాత చుక్కపల్లి కోటేశ్వర రావు శ్రీదేవి దంపతుల సహకారంతో తమ సొసైటీ ద్వారా వృద్దులకు అన్నదానం చేయడం ఆనందకరమన్నారు. దాతలను అభినందించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్, కార్యదర్శి కొండాయ గుంట రాము, ఉపాధ్యక్షులు మండ రాము,నెల్లూరు రామారావు, సాయిబాబు, కోటేశ్వర రావు, అనిల్ కుమార్, చుక్కపల్లి కోటేశ్వరరావు, కోశాధికారి గుర్రం ఏడు కొండలు, కాటూరి రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడులో...

శ్రీరామనవమి సందర్భంగా వీరులపాడు మండలంలో సీతారామ కళ్యాణాన్ని ప్రజలు అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. జుజ్జూరు, నరసింహారావు పాలెం, అల్లూరు, పెద్దాపురం,జయంతి, కొణతాలపల్లి వెల్లంకి, జమ్మవరం గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. జుజ్జూరు గ్రామంలో వీరాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 3000 మందికి అన్నదానం చేశారు, పెద్దాపురం గ్రామంలో సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పఠనాసక్తి అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం విస్తరిస్తున్న ప్రస్తుత కాలంలో పుస్తక పఠనానికి ఆదరణ తగ్గుతోందని దేశమంతా భావిస్తున్న సమయంలో సమాజ పరిస్థితులకు అనుగుణంగా పత్రికా నిర్వహణ దిగ్విజయంగా కొనసాగించడం వేమూరి బలరాం వంటి స్థితప్రజ్ఞులకే సాధ్యమని ఎన్టీఆర్ జిల్లాకలెక్టర్ ఎస్.దిల్లీరావు అన్నారు. జైనీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ జైని సాహిత్య పురస్కారాన్ని స్వాతి చినుకులు గ్రంథానికి సంపాదకులు వేమూరి బలరాంకు పురస్కారం, రూ.లక్ష బహుమతిని కలెక్టర్ అందజేశారు. విజయవాడ గాంధీ నగర్‌లోని ఒక హోటల్లో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా 'స్వాతి' పేరుతో నిర్వహిస్తున్న వారపత్రికకు ఇప్పటికీ పాఠకులలో ఆదరణ తగ్గకుండా ఆయా సమాజ, కాలమాన పరిస్థితులకనుగుణంగా పత్రికను ప్రజలకు చేరవేయడం అభినందనీయమన్నారు. మాతృభాషకు ఆదరణ తగ్గుతోందని ఇటీవల వస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ తెలుగు భాషలో అత్యధిక పాఠకులు ఇప్పటికీ స్వాతి పత్రికను చదువుతున్నారన్నారు. ప్రభుత్వం కూడా గ్రంథాలయాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పుస్తక పఠనంపై విద్యార్థులలో ఆసక్తిని పెంచేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. స్వాతి బలరాం జీవిత గాథ ఆధారంగా డాక్టర్ ప్రభాకర్ జైని దర్శకత్వంలో నిర్మిస్తున్న "అతడే ఒక సైన్యం" చిత్రం చిత్రీకరణ, సినీ గీతాల ఆడియో ఆవిష్కరణను ముఖ్య అతిథులు ప్రారంభించారు. బయోపిక్ చిత్ర దర్శకుడు ప్రభాకర్ జైనీ మాట్లాడుతూ ఒక పత్రికా సంపాదకుని జీవితంపై బయోపిక్ రూపొందించడం గతంలో ఎవరూ చేయలేదని పేర్కొన్నారు. పురస్కార గ్రహీత వేమూరి బలరాం మాట్లాడుతూ ఒక పత్రికకు సంపాదకుడుగా ఉండాలంటే మంచి పాఠకుడిగా ఉండాలన్నది తాను నమ్మిన సిద్ధాంతమే స్వాతి పత్రిక విజయానికి కారణమన్నారు. పురస్కారం నిర్వాహకులు ఇచ్చిన రూ.లక్షను జిల్లాలో విద్యార్థి వసతి గృహాల అభివృద్ధికి విరాళంగా కలెక్టర్‌కు అందజేశారు. మల్లెతీగ పత్రిక సంపాదకులు కలిమిశ్రీ నిర్వహణలో జరిగిన ఈ సభా కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, పౌరసరఫరాల శాఖ మినిస్టర్ ఓడిసి మారం రామకృష్ణ, డీఈవో చైతన్య జైనీ, బయోపిక్ చిత్ర నిర్మాత విజయలక్ష్మి జైని, ప్రసిద్ధ కవి బిక్కి కృష్ణ, ప్రముఖ కథా రచయిత చంద్రశేఖర ఆజాద్ తదితరులతో సహా పలువురు సాహితి రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

రూ.5 వేలు విరాళం

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని కాకరవాయి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో జరిగే సీతారాముల కల్యాణానికి ఐదు వేల రూపాయలు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ విరాళం గా అందించారు. ఈ కార్యక్రమంలో కాకరవాయి కృష్ణ రాము శ్రీను, కొండ, అశోక్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొందు మియా, బొల్లా సూర్య రావు మరియు తదితరులు పాల్గున్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-తిరువూరు: డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కులను శుక్రవారం తిరువూరు లో ఎమ్మెల్యే రక్షణ నిధి పంపిణీ చేస్తారని వైయస్సార్ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటలకు తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో 11 గంటలకు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు.

అన్నదానం

విశాలాంధ్ర-కంచికచర్ల : పట్టణంలోని పలు సెంటర్లో గురువారం శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వ హించారు. భావనా సెంటర్, లో శ్రీరామనవమి సందర్భంగా వేమా సురేష్ బాబు యూత్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం వైభవంగా జరిగింది. కంచికచర్ల ఎస్ఐ సుబ్రహ్మణ్య ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజా రమణి వార్డు సభ్యులు గ్రంథి ఆదిత్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలు కన్నా అన్నదాన మిన్న అని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వడపప్పు పానకము నైవేద్యం పెట్టి భక్తులకు అందజేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల పరిధిలో విద్యుత్తు మరమ్మతులతో శుక్రవారం ఉదయం 7:30 నుంచి 11:30 గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తారని విద్యుత్ శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గొట్టిముక్కల రోడ్డు, జుజ్జూరు రోడ్, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో మరమతుల నిమిత్తం విద్యుత్తును నిలిపివేస్తారని తెలిపారు.

తాడికొండ ఎమ్మెల్యే కుటుంబంపై అసభ్యకర పోస్టులు పెట్టిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, వారి కుమార్తెలపై అసభ్యకర పోస్టులు పెట్టిన అగ్రకుల గూండాలను వెంటనే అరెస్టు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ హెచ్చించారు. గురువారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార వై.సి.పి పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసిందన్న అనుమానంతో పార్టీ నుండి అదిష్టానం సస్పెండ్ చేశారు. అంతటితో ఆగకుండా కొందరు అగ్రకుల గూండాలు ఆమెను కులం పేరుతో దూషించటమే కాకుండా నీచాతి నీచంగా సభ్యసమాజం తలదించుకునేలా బండ బూతులు తిడుతూ సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టి అవమానిస్తుంటే దిశ చట్టం ఏమైనట్టు అని ప్రశ్నించారు. మహిళా కమీషన్, ఎస్సీ కమీషన్ ఛైర్మన్లు ఏం చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక దళిత ఎంఎల్ఏ ఇంటిపై దాడులు చేయడం, ఇంటికి వెళ్ళి కారును తీసుకుపోవడం రెడ్డి కుల దౌర్జన్యం, రాజకీయ వివక్ష కాదా అని ప్రశ్నించారు. ఆమె ఒక డాక్టరు, ఒక రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం అంబేద్కర్ భావజాలంతో కులాంతర వివాహం చేసుకున్న అభ్యుదయ భావాలున్న కుటుంబానికి అన్ని దళిత గిరిజన సంఘాలను కలుపుకుని ఆమెకు న్యాయం జరిగేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మందా నాగమల్లేశ్వర రావు,నాయకులు పాలవాయి దాసు, పూనూరు జార్జి, చుక్కా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మోదీ హఠావో-దేశ్ బచావో నినాదం రావాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశంలో రాజ్యాంగ వ్యతిరేకమైన పాలన చేస్తూన్న మోదీని గద్దె దింపటానికి మోడీ హఠావో - దేశ్ బచావో అంటూ ఆమ్ ఆద్మి పార్టీ మరో స్వాతంత్ర పోరాటానికి పిలుపు నిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోతిన వెంకట రామారావు తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన రాజ్యాంగ బద్ధంగా జరగటం లేదని, ప్రతి చర్య చట్ట వ్యతిరేకంగా అప్రజాస్వామికమైనదిగానే ఉందన్నారు.వాటిని ప్రశ్నించిన వారిపై ఈడి, సిబిఐ అంటూ భయపెట్టడమే కాకుండా పార్లమెంటులో అనర్హత వేటును ప్రయోగించి రాజకీయ పక్షాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తమ పార్టీ ఈ రోజు నుంచి దేశంలో ఎక్కడ చూసిన మోడీ హఠావో దేశ్ బచావో అంటూ పోస్టర్లు వేయనున్నామన్నారు.నేడు దేశ రాజ్యాంగాన్ని చిన్నాభిన్నం చేస్తూ కల్పిత కేసుల్లో ఇరికించి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.ఎస్.ఫణిరాజ్,కందుల పరమేశ్వరరావు, బిజీపూర్ శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీటీపీఎస్ బూడిద

ప్రజలకు శాపం!

- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- కాలుష్యంతో అనారోగ్యం పాలవుతున్న ప్రజలు
- డబ్బుల ధ్యాసే తప్పా ప్రజల ఆరోగ్యం పట్టదా?
- అడ్డుకోకపోతే వినాశనం తప్పదనే ఆందోళన

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ బూడిద కాలుష్య సమస్య స్థానిక ప్రజలపాలిట శాపంగా మారింది. రాబోయే రోజుల్లో మరో ఏ కొండూరు మాదిరిగా ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల ప్రజలు కూడా కిడ్నీ వ్యాధులను ఎదుర్కొనక తప్పదని ఇప్పటికే ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్న రోగులను బట్టి చెప్పవచ్చు. బూడిద సమస్య వల్ల శ్వాస సంబంధిత ఊపిరితిత్తుల వ్యాధులు చర్మ వ్యాధులతో స్థానిక ప్రజలు సతమతమవుతున్నారు. ఊపిరితిత్తులు, చర్మవ్యాధులతో విజయవాడలోని హాస్పిటల్‌కి రోగి వెళితే మీది ఇబ్రహీంపట్నమా అని హాస్పిటల్ వారు అడుగుతున్నారంటే ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కనీసం రహదారికి ఇరువైపున ఉన్న కుటుంబాలు సైతం ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి. వారు తినే ఆహారంలో సైతం బూడిదే నిండి ఉంటుంది అయినా పట్టించుకునే నాధుడే లేడు. జాతీయ రహదారి పక్కనే స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయటం వలన లారీలు రాంగ్ రూట్లో ప్రయాణించడం వలన రహదారిపై సరైన మార్గాలలో వచ్చే వాహన చోదకుల సైతం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ బూడిద లారీలతో నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఉండటం మరొక విషయం. గడిచిన రెండు నెలల కాలంలోనే అనేక ప్రమాదాలు జరిగినా అధికారులకు కనువిప్పు కలగకపోవడం ఆశ్చర్యకరం, చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం. ఇదే విధంగా కొనసాగితే కొంతకాలానికి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను బూడిద కాలుష్యం హరించి వేస్తుందటంలో ఎటువంటి సందేహం లేదు.

బూడిద సమస్యపై ఆందోళన చేస్తున్న గ్రామస్తులకు అండగా ఉండి వారితో మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు (ఫైల్)

ఇప్పటికే అనేకసార్లు ఎన్టీటిపిఎస్ నుండి బూడిద చదువుకు చెరువుకు బూడిదవచ్చే పైపులైను పగిలిపోయి సమీపంలోని పశ్చిమ ఇబ్రహీంపట్నంను ముంచెత్తిన పరిస్థితులు అనేకం, తాగునీరు సైతం కలుషితమై ప్రజలు తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే సీపీఐ, సిపిఎం, తెలుగుదేశం, జనసేన, ఇలా అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు స్థానిక ప్రజలకు అండగా అనేకసార్లు పోరాటాలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కాలుష్య నియంత్రణ అధికారులకు ఫిర్యాదు చేసి స్థానిక ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు స్పందించకపోవడంతో సోషల్ మీడియాలో సైతం మమ్మల్ని కాపాడండి మొహం ప్రభో అంటూ ప్రజలు ఆర్తనాదాలు చేస్తున్నారంటే ఈ సమస్య ఎంత తీవ్ర స్థాయిలో ఉన్నదో ఇప్పటికైనా అధికారులు తెలుసుకొని స్పందించి చర్యలు తీసుకుంటారని స్థానిక ప్రజలు కోరుతున్నారు. స్థానికులు అవసరమైతే ఎన్‌టిటిపిఎస్ బూడిద రవాణా కాలుష్య సమస్యపై పోరాడేందుకు స్వచ్ఛందంగా సిద్ధపతున్నారు.

జిల్లా రహదారి ని పూర్తిగా మూసివేసిన లారీలు

కొండపల్లిలో ఇంకెక్కడి పర్యాటకం

నాలుగు సంవత్సరాల క్రితం కొండపల్లి ఖిల్లా పైన ఉన్న మహమ్మదీయ, విజయనగర రాజులు పరిపాలించిన కోటను, కొండపల్లి బొమ్మలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వారోత్సవాలను సైతం జరిపారు. కానీ నేడు కొండపల్లి ఖిల్లాను సందర్శించడానికి వచ్చే ప్రజలు మాత్రం ఖిల్లా రహదారి ప్రారంభంలోనే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారటంలో ఎటువంటి సందేహం లేదు. కిల్లా రహదారి ప్రారంభం నుండే ఎన్టీటిపిఎస్ బూడిద చెరువు నుండి వచ్చే లారీలతో రహదారి మొత్తం బూడిదమయంగా మారి కనీసం వాహనాలను నడపడానికి కూడా వెనుకాడే పరిస్థితి ఉంది. గతంలో ఆదివారం వచ్చిందంటే పర్యాటకులతో కళకళలాడే ఖిల్లా పై గల కోట ప్రాంతమంతా నేడు వెలవెలబోతూ ఉంది. అయినా సరే పట్టించుకునే నాధులే కరువయ్యారు.

అమ్మవారికి కిరీటం బహూకరణ

విశాలాంధ్ర-నందిగామ : పట్టణంలో వేంచేసిన సీతారామాంజనేయస్వామి శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా నందిగామ మండల పరిధిలోని భక్తులు సౌజన్యంతో రూ.10 లక్షల విలువ కలిగిన 163 గ్రాముల బంగారు కిరీటాన్ని నవమి పర్వదినాన సీతామాతకు సమర్పించారు, అర్చక స్వాములు వంశీ శశి కృష్ణమాచార్యులు కిరీటానికి ఆవుపాలతో సం ప్రోక్షణ చేసి పూజలు చేసి దివ్య కళ్యాణ ఉత్సవంలో సీతామాతకు అలంకరించారు, అమ్మవారికి వేయటానికి సహకరించిన భక్తులకు ఆలయ ఈవో భూపాల్ ధన్యవాదాలు తెలిపారు,

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

‘ఆరోగ్యశ్రీ’పై అవగాహన ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : డాక్టర్ వైస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లాలోని పథకం ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ఆరోగ్య మిత్ర, సచివాలయ ఏఎన్ఎంలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న సేవల వివరాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు డాక్టర్ వైస్సార్ ఆరోగ్యశ్రీ ట్రైనింగ్ శిక్షణ మాన్యువల్ బుక్‌లెట్స్‌ను స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఈ శిక్షణ మాన్యువల్ బుక్‌లెట్స్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో 607 మంది సచివాలయ ఏఎన్ఎంలకు, 147 మంది నెట్వర్క్ హాస్పిటల్ ఆరోగ్య మిత్రలకు టీమ్ లీడర్ల ద్వారా అందజేస్తామని తెలిపారు. ఏఎన్ఎం, ఆరోగ్య మిత్రలు విధులు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు సమగ్రంగా ఇందులో పొందు పర్చినట్లు చెప్పారు. ఈ బుక్‌లెట్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ జే.సుమన్, టీమ్ లీడర్ పీ.శివరాప్రసాద్, చలపాక శ్యాంబాబు, ఆఫీస్ అసోసియేట్ రవికుమార్ పాల్గొన్నారు.

శ్రీనివాస క్షేత్రంలో సీతారామ కళ్యాణం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : సీతారాముల కళ్యాణం ఎస్టిబిఎల్ కాలనీలోని ఎల్.వి గార్డెన్స్ లో గురువారం ఉదయం కన్నుల పండుగగా జరిగింది. వేదమంత్రాలు మేళ తాళాల మధ్య స్వామి వారి పట్టు వస్త్రాలు మంగళ సూత్రాలు, పూజా ద్రవ్యాలతో కాలనీ వీధుల్లో ఊరేగింపు జరిగింది. దేవాలయ కమిటీ, కాలనీ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు సీతారామ కళ్యాణం లోని పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. భద్రాద్రిలో జరిగిన విధంగానే సీతారామ కళ్యాణం శ్రీనివాస క్షేత్రంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్క ప్రాంతాల నుంచి భారీగా భక్తులు హాజరయ్యారు .

సాయుధ రిజర్వ్ పోలీస్ రామాలయంలో సీతారాముల కళ్యాణం

కళ్యాణం నిర్వహించిన సీపీ దంతులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ బందర్ రోడ్‌లో పోలీస్ క్వార్టర్స్ లో ఉన్న సాయుధ రిజర్వ్ పోలీస్ రామాలయంలో గురువారం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా దంపతులకు సీతారాముల కళ్యాణం నిర్వహించారు. పోలీస్ కమీషనర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో స్వామి వార్లకు పట్టువస్త్రాలను సమర్పించి, అనంతరం సీతారాముల ఉత్సవ విగ్రహమూర్తులకు వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిపారు. కార్యక్రమంలో డీసీసీ విశాల్‌గున్ని, ట్రాఫిక్ ఎడీసీపీ కే.శ్రీనివాసరావు, డీసీపీ ఎబీటీఎస్ ఉదయరాణి, అడ్మిన్ డీసీపీ మోకా సత్తిబాబు, సీఎస్‌డబ్ల్యూ డీసీపీ బి.రామకృష్ణ సీటీ స్పెషల్ ఏడీసీపీ హెచ్.లక్ష్మీపతి, తదితర అధికారులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో

సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలోని నిత్యకల్యాణ మండపంలో సీతారామ కళ్యాణాన్ని ఆలయ వేద పండితులు కిరణ్ శర్మ. దిలీఫ్ శర్మ,ఆంజనేయ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు మర్రేబోయిన. వెంకటరమణ. గోపీల ఆధ్వర్యంలో గురువారం మంత్రోచ్చరణ మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కల్యాణ పీఠలపై ఆలయ చైర్మన్ ఇంజం చెన్న కేశవరావు దంపతులు, పాలకవర్గ సభ్యులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. అలాగే తూర్పు బజారు మాలపల్లిలో సీతారామస్వామి ఆలయంలో జమ్మిశెట్టు సెంటర్‌లోని కోదండ రామాలయంలో చలువ పందిళ్ళు వేసి కళ్యాణాన్ని వైభ వంగా నిర్వహించారు. అలాగే కోదండ రామాలయంలో ఉదయం 12 గంటలకు అన్న దానం చేయగా. తూర్పు బజారు సీతారామస్వామి ఆలయంలో రాత్రి 8 గంటలకు అన్న దానం నిర్వహించారు.

నగరాల సీతారామస్వామి కల్యాణోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శ్రీరామనవమి సందర్భంగా కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామ స్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతారామ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నులు పండుగగా జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల తరహాలో ఈ ఆలయంలో కూడా సీతారామ కళ్యాణాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీరామచంద్రమూర్తి సీతాదేవి కల్యాణోత్సవంలో రాంపిళ్ళ మహేశ్వరరావు భాగ్యలక్ష్మి దంపతులచే కల్యాణోత్సవ తలంబ్రాలు పోయడం జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు శాస్త్రోక్తంగా తలపై పెట్టుకుని తీసుకురాగా వారి వెంట జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొని వారికి సహకరించారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, విజయవాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు,పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణంనకు విచ్చేసిన వేలాదిమంది భక్తులకు పానకం, వడపప్పు తదితర ప్రసాదాలను , ఆచార పరంగా విసనకర్రలను కమిటీ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి), గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాస రావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, బంక హనుమంతరావు,తమ్మిన సూర్యకుమారి, పనుకు రమ,ఈది ఎల్లా రాజారావు ,పోతిన వెంకట ధర్మారావు , ఈది ఎల్లారావు ,భోగవల్లి శ్రీధర్, పిళ్ళా విజయ్ కుమార్, కామందుల నరసింహారావు, చొక్కర దుర్గాప్రసాద్, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా రామనవమి వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ : 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కస్తూరిబాయ్ ఆశ్రమం పోతురాజు స్వామి గుడి దగ్గర, బెజవాడ అగ్నికులక్షత్రియ రామాలయ దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు, పుచ్చకాయలు, విసనకర్రలులను పంపిణీ చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో చెక్కా శ్రీనివాసరావు, నడకుదిటి సూర్యనారాయణ, పొనమాల శ్రీనివాసరావు, లంకె బాబు, కొక్కిలిగెడ్డ రాము, పీత మోహనరావు, మోకా పూర్ణ, తాడి పైడియ్య, గాడి రాము, పీత బుజ్జి, పొనమండ సుబ్బారావు, కొక్కిలిగెడ్డ దుర్గారావు, పీత హనుమంతురావు, పీత శేకర్, ఒడుగు లక్ష్మణరావు, కొక్కిలిగెడ్డ సత్యనారాయణ, లంకె సాయి, లంకె రాజేష్, పిట్టా అప్పారావు, గుజ్జారి అప్పారావు, తిప్పాబత్తుల వెంకటేశ్వరరావు, బోళ్ళ వాసు, సయ్యాద్ అకీమ్, నాగిడి మస్తాన్, మల్లేశ్వరరావు, తాడి వెంకట సాయి, తిరుమలశెట్టి త్రినాథ్, కర్రి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ విశ్వవిద్యాలయంలో ఫ్లాష్ మాబ్

విశాలాంధ్ర-తాడేపల్లి : భావ, భాష వ్యక్తీకరణ చేయడం ద్వారా విద్యా ర్థుల్లో దాగి ఉన్న నాయ కత్వ లక్షణాలు వెలికితీయ వచ్చునని కేఎల్ విశ్వవిద్యాలయం బీఏ ఐఏఎస్ విభాగం అధిపతి డాక్టర్ వెంకటేశ్వర కుమార్ అన్నారు. బుధవారం విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మాబ్ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 31న జరగబోయే జాతీయస్థాయి సాంస్కృతిక యువజనోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులు ఈ ఫ్లాష్ మ్యాబ్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఫ్లాష్ మాబ్‌ను విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, బీఏఐఏఎస్ విభాగ డిప్యూటీ అధిపతి డాక్టర్ అనిల్, డాక్టర్ ఆర్.సాయికుమార్‌లు విద్యార్థులను అభినందించారు.

భారీగా గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-తెనాలి : టూటౌన్ పోలీసులు పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. తెనాలి టౌన్ ఐతానగర్, ప్యాడిసన్ పేటలోని కమ్యునిటీ హాలు వద్ద గంజాయిని అమ్ముతున్నట్లు తెనాలి 2 టౌన్ పోలీస్ వారికి వచ్చిన సమాచారం మేరకు ఈ నెల 29వ తేదిన 1 గంటల సమయంలో తెనాలి 2 టౌన్ ఎస్ఐ శివరామయ్య, వారి సిబ్బందితో పాటు, మధ్యవర్తులు, తెనాలి మండలం తహశీల్దార్‌తో పాటు తెనాలి టౌన్ ఐతానగర్, ప్యాడిసన్ పేటలోని కమ్యూనిటీ హాలు వద్దకు వెళ్లగా అక్కడ ఆరుగురు వ్యక్తులు గంజాయిని చిన్న చిన్న పొట్లాలుగా తయారు చెస్తూ కనిపించారు. అంతట వారిని అదుపులోనికి తీసుకొని విచారించగా వారిలో ఐలా శ్రీనివాస్ అలియాస్ సాయి అనే అతను గతంలో గంజాయి, హత్యాయత్నం, దొంగతనం కేసులలో ముద్దాయిగా ఉండి ప్రస్తుతం నర్సీపట్నం నుంచి విష్ణు అనే వ్యక్తి దగ్గర ఎక్కువ మొత్తంలో గంజాయిని తీసుకొని వచ్చి చిన్న చిన్న పొట్లాలుగా చేసి గంజాయి తాగే వారికి అమ్ముతున్నాడని చెప్పారు. గంజాయిని కేజీ రూ.5 వేలకు కొని దానిని 10 గ్రాములు, 20 గ్రాములుగా ప్యాకింగ్ చేసి 10 గ్రాముల గంజాయి ప్యాకెట్‌ను రూ.200లకు అమ్ముదామని తన స్నేహితులు అయిన ఈ ఐదుగురు ద్వారా ఈ వ్యాపారం చేస్తూ వీరందరికీ సంపాదించిన సొమ్ములో వాటా ఇస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వారి నుంచి సుమారు 15 కేజీల గంజాయి స్వాధీనపరచుకున్నారన్నారు. సదరు గంజాయిని మధ్యవర్తుల సమక్షంలో కేసు దర్యాప్తు నిమిత్తం సీజ్ చేసి, వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

శ్రీరామ నవమికి కృష్ణమ్మ జలాలు శుచీకరణ

విశాలాంధ్ర-విజయవాడ : శ్రీరామనవమి పర్వదినన వేకువనే పలువురు ఆవార స్విమ్మర్స్ నది అడ్డంగా ఈది, ఒడ్డున శుచీకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఈత శిక్షకురాలు, పిల్లల కార్యక్రమ సమన్వయకర్త శకుంతలాదేవి మాట్లాడుతూ, దశాబ్దకాలంగా వందలాది వలంటీర్లు నాలుగు నగరాలకు, రెండు జిల్లాలకి తాగు - సాగు నీటి ఏకైక వనరైన కృష్ణానదీలో శుచీకరణ చేస్తున్నా, నీటిలోకి వచ్చే శుద్ధిచేయని మానవ విసర్జితాలు, మాంసం, చేపల మార్కెట్లు అవశేషాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను వివిధ ప్రభుత్వ రంగాలు అరికట్టలేకపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇదే కొనసాగితే నది బదులు తర్వాత తరాలకు మురుగు కాలువలు ఇచ్చే పరిస్థితి ఎక్కువ దూరం లేదన్నారు. పద్మప్రియ, రాధిక, భార్గవి, భావన, వైష్ణవి, లౌక్య, బాలశంకర్, కమలాకర్, నందకిషోర్, సుదర్శన్, రాజకమల్ పాల్గొన్నారు.

వృక్ష విలాపం.. రహదారి వెంట చెట్ల ఉనికి ప్రశ్నార్ధకం

కూలిపోయేందుకు సిద్ధమైన చెట్టు, చెట్టు మొదలును దగ్ధం చేసిన దృశ్యం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో రహదారి మార్జిన్లలో పెరిగిన భారీ వృక్షాలకు ముప్పు వాటిల్లుతోంది. వేసవి తాపాన్ని తీర్చే దశలో ఏపుగా పెరిగిన చెట్లను కొందరు దుండగులు స్వలాభం కోసం తొలగించేందుకు కుట్రలు పన్నుతున్నారు. తొలుత చెట్టు మొదలులో రంధ్రం ఏర్పాటు చేసి, దానిలో ప్లాస్టిక్ వ్యర్థాలు, పాతటైర్లు వేసి, నిప్పంటిస్తున్నారు. దీంతో చెట్టు మొత్తం ఎండిపోయి, కూలేదశకు చేరుతోంది. రహదారి మార్జిన్లో కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్టును తొలగించాలంటూ ప్రచారం చేస్తున్నారు. ర.భ.శాఖ అధికారులు దీన్ని తొలగించేందుకు నిర్ణయించిన మరుక్షణం వారి ముందు వాలిపోయి, తక్కువ ధరలో కొనుగోలు చేసి, కలప రూపంలో విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం. ఇలా ఇప్పటికే విస్సన్నపేట మండలంలోని పలు రహదారుల్లో చెట్లు మాయమయ్యాయి. విస్సన్నపేట నుంచి ఎ.కొండూరు, నూజివీడు, రెడ్డిగూడెం, పుట్రేల వెళ్లే మార్గాల్లో పెద్దఎత్తున ఇలా చెట్లు అదృశ్యమైనట్లు తెలుస్తోంది. తాజాగా సిద్ధార్థ విద్యాసంస్థల సమీపంలో ఏపుగా పెరిగిన ఒక చెట్టు మొదలులో గత కొద్దిరోజులుగా మంటలు ఏర్పాటు చేస్తుండటంతో చెట్టు ఎండుదశకు చేరింది. గత కొన్ని సంవత్సరాలుగా ర.భ.శాఖ రహదారి మార్జిన్లలో పెరిగిన చెట్లను ఇష్టానుసారం చంపి, స్వలాభానికి వినియోగించుకుంటున్న వారి విషయంపై అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఈ దందాపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ర.భ.శాఖ ఏఈ అచ్చారావును విచారించగా, చెట్లకు నిప్పంటించే ప్రయత్నం చేస్తున్న వ్యక్తులపై విచారించి, చర్యలు తీసుకుంటామన్నారు. కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR VIJAYAWADA
ARBITRATION CLAIM PETITION NO.8/2022

Between:
M/s.Margadarsi Chit Fund Pvt Ltd., Rep.by its Foreman Cum Manager K.Srinivasa Rao, I Town Branch, Vijayawada-1 **- Disputant**

And

B.ARUNA KUMARI and others **- Opponents**
Opp.No. 1: - Budala Aruna Kumari W/o. B.Rajasekhar Babu, R/o. D.No.6-1/3-7, Patibandla Vari Street, Frizerpet, Chittinagar, Vijayawada.
Opp.No. 2: Saggurthi Srinivasa Rao S/o. S.Seshaiah, R/o. D.No. 8-169, Rajakapet, Cheruvu Centre, Penamaluru, Krishna District.
Opp.No. 5: Budala Rajasekhar Babu, S/o. B.Balakotaiah, R/o. D.No.6-1/3-7, Patibandla Vari Street, Frizerpet, Chittinagar, Vijayawada.
Opp.No.7 : Boddu Lokesh, S/o. B.Rama Kotaiah, R/o. Flat No.GF-106, Padmavathi Enclave, Rajarajeswaripet, Vijayawada.

Please take Notice that the above arbitration is filed by the Disputant for recovery of **Rs.7,72,567/-** subsequent interest, costs, etc. stands. posted to 21-04-2023 for your apperance in case of your failure to appear before the Hon'ble Court at **10-00 A.M.** on either in person or through Advocate, the matter will be decided Exparty.

By Order Of the Court
(S.RAJENDRA PRASAD)
ADVOCATE FOR DISPUTANT
VIJAYAWADA.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR VIJAYAWADA
I.A.No. 39/2022 IN ARBITRATION CLAIM PETITION NO.8/2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt Ltd., Rep.by its Foreman Cum Sr. Manager K.Srinivasa Rao, I Town Branch, Vijayawada-1 **- Disputant/ Petitioner**

And

B.ARUNA KUMARI & Others **- Respondents**
Respondent No. 1: Dasari Siva Naga Malleswara Rao, S/o. D.Yesuratnam, D.No.4-87, Near Lutheran Church, S.C. Colony, Revendrapadu, Duggirala Mandal, Guntur District.
Respondent No. 2: Boddu Lokesh, S/o. B.Rama Kotaiah, R/o. Flat No. GF-106, Padmavathi Enclave, Rajarajeswaripet, Vijayawada.

Please take Notice that the above arbitration is filed by the Disputant for recovery of **Rs.7,72,567/-** subsequent interest, costs, etc. Subsequently, the **I.A.No. 39/2022** is filed against both you to the attach the Schedule property before award agaisnt both you and the case stands posted to **21-04-2023** for your appearance in case of your failure to appear before the Hon'ble Court **at 10-00 A.M.** on either in person or through Advocate, the matter will be decided Exparty.

By Order Of the Court
(S.RAJENDRA PRASAD)
ADVOCATE FOR DISPUTANT
VIJAYAWADA.